క్లుప్తంగా

టీఎల్ఎం మేళాను విజయవంతం చేయాలి

ఖమ్మంరూరల్: మండల వనరుల కేంద్రంలో నేడు జరిగే టీఎల్ఎం మేళాను విజయవంతం చేయాలని ఎంఈఓ మోదుగు శాంసన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు సకాలంలో హాజరు కావాలని పేర్కొన్నారు. తాము తయారు చేసిన బోధనోపకరణాలను తమ వెంట తీసుకొని రావాలని, ఈటీఎల్ఎం మేలాను అధికారులు, ప్రజాప్రతినిధులు సందర్శిస్తారని తెలిపారు.

ఆటో యూనియన్ ఏర్పాటు

రఘునాథపాలెం: మండలంలోని వీవీపాలెం ప్రధాన రోడ్డులో ప్రారంభానికి సిద్ధమైన నూతన కలెక్టరేట్ వద్ద సోమవారం ఆటో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాల్వంచ కృష్ణ, గ్రామ అధ్యక్షుడు బానోత్ శ్రీనులు టీఆర్ఎస్ ఆటో యూనియన్ ఏర్పాటు చేసి అడ్డాలో జెండాను ఎగురవేశారు. పాల్వంచ కృష్ణ మాట్లాడుతూ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఆదేశాల మేరకు యూనియన్ ఏర్పాటుతోపాటు, జెండా ఎగురవేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తోలుపునూరి దానయ్య, ఆటో యూనియన్ కార్మికులు పాల్గొన్నారు.

ముస్లింల అభ్యున్నతికి కృషి చేస్తాం

నేలకొండపల్లి: ముస్లింల అభ్యున్నతి కోసం పాలకవర్గం కృషి చేస్తుందని ముస్లిం కమిటీ అధ్యక్షుడు షేక్ సొందుమియా అన్నారు. మండలంలోని రాజేశ్వరపురంలో సోమవారం నూతనంగా కమిటీని ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా సొందు, ఉపాధ్యక్షుడిగా సిద్దయ్య, కార్యదర్శిగా లతీఫ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ... ముస్లింల అభివృద్ధి కి కార్యచరణ ను రూపొందించనున్నట్లు తెలిపారు. అనంతరం నూతన కమిటీని ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో పలువురు ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన వైద్యులు

నేలకొండపల్లి: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ఇద్దరు వైద్యులు బాధ్యతలు స్వీకరించారు. కామేపల్లిలో మండల వైద్యాధికారిగా పని చేస్తున్న శ్రావణ్‌కుమార్ నేలకొండపల్లి మెడికల్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించారు. సూర్యాపేటలో డాక్టర్‌గా పని చేస్తున్న సన వైద్యురాలిగా చేరారు. ఇక్కడ వైద్యాధికారిగా పని చేస్తున్న డాక్టర్ మణిదీప్‌కు రెగ్యూలర్ మెడికల్ ఆఫీసర్ గా దమ్మపేట బదిలీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య విధాన పరిషత్ డాక్టర్ కె.రాజేష్, పీహెచ్ఎస్ దుర్గ ఇతరులు పాల్గొన్నారు.

కామేపల్లి (కారేపల్లి): కామేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్లుగా చందన, శిరీష లను నియమిస్తు డీఎంహెచ్ఓ మాలతి నుంచి సోమవారం ఉత్తర్వులు అందటంతో విధుల్లో చేరారు. మండల ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండే విధంగా కృషి చేస్తామని, తమ వంతు కర్తవ్యంగా వైద్య సేవలు అందిస్తామని వారు తెలిపారు.

పనులు పూర్తి చేయాలి

నేలకొండపల్లి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న తెలంగాణ క్రీడా ప్రాంగణాల పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఎంపీడీఓ కె.జమలారెడ్డి ఆదేశించారు. మండలంలోని ఆజయ్‌తండా పంచాయతీలో క్రీడా ప్రాంగణాల ఏర్పాట్లను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండలంలో పెండింగ్‌లో ఉన్న క్రీడా ప్రాంగణాలను త్వరగా పూర్తి చేసేందుకు పాలకవర్గాలు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా ఎంపీడీఓగా ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఎంపీడీఓ కె.జమలారెడ్డిని పంచాయతీ కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. అనంతరం నూ ఇయర్ కేక్‌ను ఎంపీపీ వజ్జా రమ్యతో కలిసి కట్ చేశారు. మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ, ఈజీఎస్ ఏపీఓ సునీత, ఈసీ శేషగిరిరావు, సర్పంచ్ బి.పార్వతీ, కటీ.ఏ.లు శైలజా, గోపి, యాకయ్య, సూపరింటెండెంట్ భాస్కర్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్ల పంపిణీ

తిరుమలాయపాలెం: మండలంలోని తిప్పారెడ్డిగూడెంలో డాక్టర్ అర్వపల్లి రేవంత్ వృద్ధులు, ఒంటరి మహిళలకు సోమవారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పోట్ల సూర్యచంద్రం, పోట్ల వాసయ్య, నాగండ్ల రామయ్య, వెల్పుల వీరన్న పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	అవతార్-2
వినోద	ఖుషి
సాయిరాం	అవతార్-2
ఆదిత్య	18 పేజెస్
శ్రీనివాస	ధమకా
సుందర్	నువ్వే నాప్రాణం

- ఖమ్మం గాంధీచౌక్

పడకేసిన పంచాయతీ పాలన!

- పల్లెల్లో లోపించిన పారిశుద్ధ్యం
- డ్రెయినేజీల్లో మురుగు ముందుకు సాగక దుర్వాసన
- దోమలు బెడదతో వ్యాధుల బారిన పడుతున్న ప్రజలు



కరుణగిరి కాలనీలో..



రాజీవ్ గృహ కల్ప పక్కన డ్రెయినేజీ సక్రమంగా లేక నిలిచిన మురుగునీరు

ఖమ్మంరూరల్: పల్లెల్లో పారిశుద్ధ్యం లోపిస్తే కార్యదర్శులపై కఠిన చర్యలు తప్పవు.. ప్రతీ గ్రామంలో పారిశుద్ధ్యం పనులు ఎప్పటికప్పుడు చేస్తూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని స్వయానా కలెక్టర్ పల్లెప్రగతి సభల్లో ఆదేశించినా.. రూరల్ మండలంలోని పంచాయతీల కార్యదర్శులకు వినిపించడం లేదు. ఇందుకు నిదర్శనం ప్రస్తుత గ్రామాల్లో నెలకొన్న అస్తవ్యస్త పారిశుద్ధ్య నిర్వహణ. గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి పనుల్లో భాగంగా ప్రధానంగా వీధులను శుభ్రంగా ఉంచడం, డ్రెయినేజీల్లో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని వెంటనే తొలగించి పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించేలా కార్యదర్శులు చర్యలు తీసుకోవాల్సి ఉంది. అయితే మండలంలోని 25 గ్రామ పంచాయతీల్లో ఎక్కడ చూసినా పారిశుద్ధ్యం లోపించి వీధుల్లో చెత్త, డ్రెయినేజీల్లో మురుగునీరు చేరి దుర్గంధం వెదజల్లుతోంది. దీంతో ఆయా గ్రామాల ప్రజలు ప్రతీ రోజు దుర్వాసనతో నానా అవస్థలు పడాల్సి వస్తోంది. ఇదేంటని గ్రామస్తులు అడిగితే పారిశుద్ధ్య కార్మికుల కొరత ఉందని, ఇదిగో అదిగో అంటూ నెలల తరబడి కాలయాపన చేస్తున్నారే తప్పా పారిశుద్ధ్య పనుల్లో పురోగతి చూపించడం లేదని మండల ప్రజలు వాపోతున్నారు.

నిధులు ఏమవుతున్నట్లు..?

గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వం జనాభా ప్రాతిపదికన నెలనెలా పంచాయతీలకు నిధులు కేటాయిస్తోంది. ఆ నిధులతో పనులు చేపట్టి గ్రామాలను సుందరంగా తీర్చిదిద్దాల్సిన కార్యదర్శులు ఏం చేస్తున్నట్లు అని గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిధుల ఖర్చులో సర్పంచ్‌లు, కార్యదర్శులు ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా వ్యవహరిస్తుండటంతో పంచాయతీల్లో పాలన పడకేసిందనే ఆరోపణలున్నాయి.

వ్యాధుల బారిన ప్రజలు..

ప్రస్తుతం కోవిడ్, అంటువ్యాధులు, సీజనల్ వ్యాధుల క్లిష్ట పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని చెబుతున్న అధికారులు మరి ఆ శ్రద్ధ పంచాయతీల పరిశుభ్రతపై ఎందుకు లేదని గ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. తాము వ్యక్తిగత పరిశుభ్రత పాటించినా తమ ఇంటి ముందు మురుగునీరు, చెత్తాచెదారం పేరుకుపోయి దోమలు చేరి దుర్వాసన వస్తోందని తద్వారా లేనిపోని రోగాల పాలవుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదాహరణకు మండలంలోని గోళ్లపాడు, గుదిమళ్ల, రాజీవ్‌గృహకల్పలలో నాలుగు నెలలుగా డ్రెయినేజీలోని మురుగునీటిని తొలగించకపోవడంతో గ్రామస్తులు దుర్వాసనతో కాలం వెళ్లదీస్తున్నారు. ఇలా మండల వ్యాప్తంగా ఉన్న దాదాపు ఒకటి అరా తప్పా ఎక్కువ పంచాయతీల్లో ఇదే పరిస్థితి నెలకొనడం అధికారుల పనితీరుకు నిదర్శనంగా చెప్పవచ్చు. పాలకులు ఎన్ని కోట్ల నిధులు కేటాయించినా గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్యం ఎప్పటికీ వచ్చేనో అంటూ ఆయా గ్రామాల ప్రజలు పెదవి విరుస్తున్నారు.

నాలుగు నెలలుగా తొలగించడం లేదు..

నాలుగు నెలలుగా డ్రెయినేజీలో పేరుకుపోయిన మురుగునీటిని తొలగించడంలేదు. దీంతో దుర్వాసనకు వెదజల్లడంతో బయటకు వెళ్లలేకపోతున్నాం. ఆరేకోడు వైపు వీధిలో గతంలో ఉన్న సైడ్ కాల్వ పూడుకుపోవడంతో ఇళ్లల్లో వాడుకున్న నీరంతా కాల్వలో చేరి దుర్గంధం వస్తోంది.

– వి.పద్మ, రాజీవ్‌గృహకల్ప

దుర్వాసనకు ఉండలేకపోతున్నాం..

గ్రామంలో వీధులన్నీ వర్షం నీటితో బురదమయం అయ్యాయి. అంతకు ముందే సైడ్ కాల్వల్లో పేరుకుపోయిన మురుగునీటిని తొలగించకపోవడంతో ఇంకా ఎక్కువగా వీధుల్లో నీరు చేరి దుర్వాసనకు ఉండలేకపోతున్నాం. మురుగునీటిని తొలగించాలని చెప్పినా ఎవరూ పట్టించుకోవడంలేదు.

– హనుమంతు, గుదిమళ్ల

క్రమం తప్పకుండా పారిశుద్ధ్య పనులు

పల్లెప్రగతిలో పారిశుద్ధ్య పనులకు ప్రాధాన్యమిస్తూ పనులు చేయిస్తున్నాం. ప్రతీ గ్రామంలో సైడ్ కాలవ్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించడానికి పంచాయతీ సిబ్బందితో ఎప్పటికప్పుడు తీయిస్తున్నాం. ఈ విషయంలో కార్యదర్శులు నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.

– శ్రీనివాసరావు, ఈఓ. పీఆర్‌డీ

మండల ముఖచిత్రం మారేలా అభివృద్ధి

- రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



రఘునాథపాలెం: పనులను ప్రారంభిస్తున్న మంత్రి పువ్వాడ, పక్కన ప్రజాప్రతినిధులు

రఘునాథపాలెం: రూ.కోట్లాది నిధులతో ముఖచిత్రం మారేలా రఘునాథపాలెం మండలాన్ని అభివృద్ధి చేసుకున్నామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తెలిపారు. మండలంలోని ఈర్లపుడి, లచ్చిరాంతండా, దోనబండ పంచాయతీల్లో రూ.88.75 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను సోమవారం ప్రారంభించిన మంత్రి, ఈర్లపుడిలో జరిగిన సభలో మాట్లాడారు. తండాలను గ్రామ పంచాయతీలుగా చేసి ప్రత్యేక నిధులతో అభివృద్ధి చేశామని వెల్లడించారు. అన్ని గ్రామాలను అనుసంధానం చేస్తూ బీటీ రోడ్లు నిర్మించామని తెలిపారు. అలాగే, నూతనంగా ఏర్పడిన గ్రామ పంచాయతీలకు భవనాలను సైతం మంజూరు చేసుకోగలిగామని పేర్కొన్నారు. కాగా, ఈర్లపుడిలో వందశాతం లబ్ధిదారులకు దళిత బంధు పథకాన్ని పంపిణీ చేశామని చెప్పారు. అనంతరం ఆయా గ్రామాల్లో నూతనంగా పెన్షన్లు మంజూరైన వారికి మంత్రి ధృవపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో జెడ్పీటీసీ అజ్మీరా ప్రియాంక, మార్కెట్ చైర్‌పర్సన్ లక్ష్మీప్రసన్న, జెడ్పీ సీఈఓ అప్పారావు, డీఆర్డీఓ విద్యాచందన, ఎంపీడీఓ రామకృష్ణ, ఎంపీఓ శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ నర్సింహారావుతో పాటు మద్దినేని వెంకటరమణ, అజ్మీరా వీరూనాయక్, రాణి, రవి తదితరులు పాల్గొన్నారు.

సన్మానాలు, శుభాకాంక్షలు

ఖమ్మం మయూరిసెంటర్ / ఖమ్మంవ్యవసాయం /ఖమ్మం అర్బన్/ఖమ్మం మామిళ్లగూడెం: రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను మార్కెట్ చైర్‌పర్సన్ దంపతులు డౌలే లక్ష్మీప్రసన్న, సాయికిరణ్ కలిశారు. ఈ సందర్భంగా షిర్డీ సాయిబాబా ప్రసాదం, క్యాలెండర్లు అందించారు. ఇక ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రాంచందర్‌తో పాటు అప్పారావు, మతిన్, రాంప్రసాద్, సత్యనారాయణ యాదవ్, సంపత్, సందీప్, భాస్కర్, ప్రకాశ్, నానాజీ, కృష్ణప్రసాద్, చక్రధర్, సూరిబాబు, శ్రీనివాస్, విజయ్, కిశోర్, జావేద్ అలీ తదితరులు కూడా మంత్రిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, తెలంగాణ మైనార్టీ ఎంప్లాయీస్ సర్వీస్ అసోసియేషన్ ఆధ్వర్యాన రూపొందించిన క్యాలెండర్లను టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు అఫ్జల్ హసన్, కార్యదర్శి ఎండీ.హసన్‌పాషా, ఎం.డీ.హకీమ్, హబీబ్, రహీంతో కలిసి మంత్రి ఆవిష్కరించారు. బల్లేపల్లికి చెందిన వాస్తు సిద్ధాంతి పదిరావూరి శ్రీనివాసచారికి ఇటీవల థాయిలాండ్ దేశంలో డాక్టరేట్ స్వీకరించగా మంత్రి పువ్వాడ సన్మానించారు. కాగా, వైకుంఠ ఏకాదశి సందర్భంగా వీడీవోస్ కాలనీలోని రామాలయంలో శ్రీ సీతారామచంద్ర స్వామిని ఉత్తర ద్వారం గుండా మంత్రి అజయ్‌కుమార్ దర్శించుకున్నారు. అలాగే, తెలంగాణ మైనార్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్(టీఎస్ మెస్సా) క్యాలెండర్లను మంత్రి పువ్వాడ ఆవిష్కరించగా జిల్లా అధ్యక్షుడు ఎండీ.రజబ్‌అలీతో పాటు ఎండీ.హసన్‌పాషా, ఎండీ.హకీమ్, హబీబ్, రహీం జానీ, పాషా, యాకూబ్ పాల్గొన్నారు.

గెలుపు కోసం సైనికుల్లా పనిచేయాలి



మాట్లాడుతున్న సంకినేని వెంకటేశ్వరావు

ఖమ్మం రూరల్: పాలేరులో బీజేపీ గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని ఏదులాపురం బీజేపీ క్యాంప్ కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ స్థాయి శక్తి కేంద్ర ఇన్‌చార్జ్‌ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణా సీఎం కేసీఆర్ పాలన పట్ల తీవ్ర అసంతృప్తితో ఉన్న ప్రజలు బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా బీజేపీని భావిస్తున్నారన్నారు. కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ... రైతుబంధు ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న కేసీఆర్ రైతు రుణమాఫీ ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మేక సంతోష్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సుదర్శన్, బి.నాగరాజు, అనంతు ఉపేందర్, సాగర్, వెంకన్న, బోడ ప్రకాష్, బి.ప్రసాద్, మల్లారెడ్డి, కిరణ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టు



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

తిరుమలాయపాలెం: టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు సర్పంచ్‌ల నిధుల విడుదల చేయాలని ఇందిరాపార్కు వద్ద జరిగే ధర్నాకు బయలుదేరిన కాంగ్రెస్ నాయకులను సోమవారం తిరుమలాయపాలెం పోలీసులు ముందస్తు ఆరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో పార్టీ మండలాధ్యక్షుడు, జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్, దొడ్డి వెంకటేశ్వర్లు, వీరబాబు, గుంతేటి వెంకటేశ్వర్లు ఉన్నారు.

నేలకొండపల్లి: అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలను అణచలేరని కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు అన్నారు. చలో హైద్రాబాద్‌కు పోలీసులు కాంగ్రెస్ నాయకులను ముందస్తు అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారిలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజిని, నాగరాజు భూక్యా రవి ఉన్నారు.

కామేపల్లి (కారేపల్లి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చర్యలకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కామేపల్లి రాజీవ్ గాంధీ సెంటర్‌లో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. పార్టీ మండలాధ్యక్షుడు గింజల నరసింహారెడ్డి, ఎంపీటీసీ రాంరెడ్డి జగన్నాథరెడ్డి, సొసైటీ డైరెక్టర్ గుజ్జర్లపూడి రాంబాబు, చల్ల మల్లయ్య, కిన్నెర నాగయ్య, విజయ మోహన్, సాంబశివరావు, అర్జున్‌బాబు, నాగేశ్వరరావు, లాలు, రాములు, నరసింహారావు, వెంకటేశ్వర్లు, అప్పారావు, డానియేల్, బాష్‌సింగ్, శివ, గండు సాగర్, రమేష్, బాణోతు ఉపేందర్, సీతారాములు పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ..



ఖమ్మం సహకారనగర్: క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న కలెక్టర్ వీపీ గౌతమ్

ఖమ్మం సహకారనగర్: తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్(టీఎస్‌సీపీఎస్‌ఈయూ) ఆధ్వర్యంలో రూపొందించిన 2023 క్యాలెండర్లను కలెక్టర్ వీపీ గౌతమ్ సోమవారం తన చాంబర్‌లో ఆవిష్కరించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రకంటి శశిధర్ మాట్లాడుతూ సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాయల కరుణాకర్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అఫ్జల్‌హసన్, ఆర్‌వీఎస్ సాగర్, నాయకులు నందగిరి శ్రీను, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కోడి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్లను డీఈఓ కార్యాలయంలో డీఈఓ సోమశేఖర శర్మ, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు అఫ్జల్‌హసన్‌లు ఆవిష్కరించారు. ఫోరం జిల్లా అధ్యక్షుడు జీఎస్ ప్రసాద్, నాయకులు ఆర్‌వీఎస్ సాగర్, నందగిరి శ్రీను, జ్యోతి, సైదులు, ఎస్‌కె.మజీద్, విద్యాశాఖ ఫోరం కార్యదర్శి నగేష్, యర్రమల శ్రీనివాసరావు, కెవి మాధవరావు, యూసూఫ్ అహ్మద్ పాల్గొన్నారు.



విద్యాశాఖ క్యాలెండర్లు..

ఖమ్మంలీగల్: జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ టి.శ్రీనివాసరావు చేతుల మీదుగా 2023 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గొల్లపూడి రామారావు, వీరేందర్, బార్ కార్యవర్గ సభ్యులు, న్యాయవాదులు ఎం. శ్రీనివాసరెడ్డి, డి.సుధాకర్‌రావు, వై.శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, సురేష్, హేమంత్, నేరెళ్ల శ్రీనివాసరావు, డి.నారాయణ, ఎంఏ.తౌఫిక్, సుధీర్‌సింగ్, టి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



ఖమ్మంలీగల్: క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాసరావు, న్యాయవాదులు

కూసుమంచి: టీఎస్‌యూటీఎఫ్, టీయూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ముద్రించిన క్యేలండర్లు, డైరీలను ఎంపీడీఓ కరుణాకర్‌రెడ్డి, ఎంఈఓ బీవీ రామాచారి ఆవిష్కరించారు.

తిరుమలాయపాలెం: టీపీటీఎఫ్ క్యాలెండర్, డైరీలను మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ జయరాం, ఎఫ్ఎల్ఎన్ నోడల్ ఆఫీసర్ వి.జ్యోతి ఆవిష్కరించారు. జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్రాములు, వీరభద్రం, ప్రధానోపాధ్యాయులు శశిధర్, సతీష్‌రాజ్ బాధ్యులు వీరబాబు, రమణారెడ్డి, అనుమతిదేవి, రవికిషోర్, జ్యోతిర్మయి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



ఖమ్మం మయూరిసెంటర్: పే బ్యాక్ సొసైటీ ఆధ్వర్యంలో..

ఖమ్మంమయూరిసెంటర్: పే బ్యాక్ సొసైటీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎలక్ట్రిసిటీ డీఈ సీహెచ్.నాగేశ్వరరావు, తహసీల్దార్ దొడ్డా పుల్లయ్య ఆవిష్కరించారు. అనంతరం మెడికల్ సీట్ సాధించిన విద్యార్థిని పి.హర్షిత తల్లిదండ్రులు రత్నాకర్, శకుంతలను సన్మానించారు. సొసైటీ వ్యవస్థాపకులు లక్ష్మణ్‌రావు, సభ్యులు సీహెచ్.కనకయ్య, సవ్వడి సెల్ పాయింట్ పిరంగి శ్రీనివాస్, డాక్టర్ బాబు రత్నాకర్, శివకృష్ణ, పాశెట్టి, మోహన్‌రావు పాల్గొన్నారు.

సన్మానం



ముఫ్తీ ఆసిఫ్ అలీని సన్మానిస్తున్న ముఫ్తీ జలాలుద్దీన్

ఖమ్మం మామిళ్లగూడెం: ప్రభుత్వ ఖాజీగా బాధ్యతలు చేపట్టిన ముఫ్తీ ఆసిఫ్‌అలీని సోమవారం ముస్లిం మతపెద్దలు ఘనంగా సత్కరించారు. ఖిల్లా సమీపంలోని పెంటగడ్డ బజార్‌లో ముస్లిం వివాహ రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ముఫ్తీ ఆసిఫ్‌తో పాటు యూపీ నుంచి వచ్చిన ప్రొఫెసర్ ముఫ్తీ ఉబేదుల్లా సహబ్ ఖాస్మీ, ముఫ్తీ అబుబకర్ సహబ్ ఖాస్మీలను ముఫ్తీ జలాలుద్దీన్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో పండితులు, మత పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ఖమ్మంఅర్బన్: నగరంలోని బ్లూమింగ్ మైండ్స్ సెంట్రల్ స్కూల్, జూనియర్ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయి కరాటే పోటీల్లో అద్భుతమైన ప్రదర్శన కనబర్చి అవార్డులను సొంతం చేసుకున్నారు. సుమన్ షాటో ఖాన్ స్పోర్ట్స్ కరాటే డూ అకాడమీ ఇన్ ఇండియా వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సీఎం కేసీఆర్ నేషనల్ ఛాంపియన్ షిప్ – 2022లో స్కూల్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు భరత్, బి.శశిధర్, బి.హిమవర్షిత్ బంగారు పతకాలను సాధించినట్లు కరస్పాండెంట్ పి.అశోక్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వి.కిరణ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ జీ.ప్రసాద్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు .

మంత్రిని కలిసిన ఉద్యోగ సంఘం ప్రతినిధులు

ఖమ్మంవ్యవసాయం/ఖమ్మం సహకారనగర్: రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిని సోమవారం హైదరాబాద్‌లో ఉమ్మడి జిల్లాకు చెందిన మార్కెట్ కమిటీ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మార్కెట్ కమిటీ ఉద్యోగుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు టి.కిరణ్‌కుమార్‌తో పాటు ఖమ్మం మార్కెట్ స్పెషల్ శ్రేణి కార్యదర్శి రుద్రాక్షల మల్లేశం, ప్రతినిధులు వజీర్, హుస్సేన్, రామారావు పాల్గొన్నారు. ఇక సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ శ్రీనివాసులును టీఎన్జీవోస్ బాధ్యులు కలిశారు. టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అఫ్జల్‌హసన్, ఆర్‌వీఎస్.సాగర్‌తో పాటు నందగిరి శ్రీను, మజీద్, నాగుల్‌మీరా, నవీన్, జ్యోతి, ధరావత్ భాస్కర్ తదితరులు హాజరయ్యారు.

సెమీస్ దశకు చేరిన పీపీఎల్ టోర్నీ

ఖమ్మం స్పోర్ట్స్: పువ్వాడ ప్రీమియర్ లీగ్(పీపీఎల్) క్రికెట్ టోర్నీ సెమీస్ దశకు చేరింది. ఈమేరకు భద్రాచలం, దోరేపల్లి శ్వేత లయన్స్ జట్లు సెమీస్‌కు చేరాయని నిర్వాహకులు తెలిపారు. మంగళవారం సెమీ ఫైనల్స్ జరుగుతాయని వెల్లడించారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్ పగడాల నాగరాజు, క్రికెట్ అసోసియేషన్ జిల్లా కోఆర్డినేటర్ ఎం.డీ.మసూద్ పాషా, మమ్ము ఫారూఖ్ తదితరులు పాల్గొన్నారు.

7న మంచుకొండలో క్రికెట్ పోటీలు

రఘునాథపాలెం: మండలంలోని మంచుకొండలో ఈనెల 7న మండల స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు బోడేపుడి ట్రస్ట్ బాధ్యులు తెలిపారు. పోటీల్లో మొదటి రెండు స్థానాల్లో నిలిచే వారికి రూ.30వేలు, రూ.15వేల నగదు బహుమతులు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న వారు రూ.వెయ్యి ఎంట్రీ ఫీజు చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని వివరాలకు 99088 55984, 70930 77998 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

పెద్దాస్పత్రిలో న్యూ ఇయర్

ఖమ్మంవైద్యవిభాగం: జిల్లా ప్రభుత్వాస్పత్రిలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. మెడికల్ సూపరింటెండెంట్ బి.వెంకటేశ్వర్లు, ఆర్ఎంఓ బి.శ్రీనివాసరావు సమక్షంలో వైద్యులు, ఉద్యోగులు ఉత్సాహంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ డాక్టర్ రాజశేఖర్ గౌడ్, ఏడీ శ్రీనివాసరావు నర్సింగ్ సూపరింటెండెంట్ సుగుణ, వైద్యులు మంగళ, టీఎన్జీఓ కార్యదర్శి ఆర్‌వీఎస్ సాగర్, నందగిరి శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బాలికను వేధించిన యువకుడిపై పోక్సో కేసు

నేలకొండపల్లి: మైనర్ బాలికతో అసభ్యకరంగా ప్రవర్తించిన యువకుడిపై పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. మండలంలోని చెరువుమాదారానికి చెందిన షేక్ నాగులు(25) అదే గ్రామానికి చెందిన మైనర్ బాలికతో అసభ్యకరంగా వ్యవహరించాడు. దీంతో బాలిక కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై స్రవంతి తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఖమ్మంవ్యవసాయం: ఖమ్మం నగరంలోని 33/11 కేవీ దానవాయిగూడెం సబ్‌స్టేషన్ 11 కేవీ సారథినగర్ పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు టౌన్-1 అసిస్టెంట్ ఇంజినీర్ మాళ్విక సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వెంకటేష్ నగర్, జూబ్లీక్లబ్ రోడ్, గొల్ల బజార్, రామాలయం వీధి, ఫిష్ హౌస్ లైన్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించాలని పేర్కొన్నారు.

వైభవంగా ముక్కోటి..

ముక్కోటి వేడుక సోమవారం జిల్లా వ్యాప్తంగా వైష్ణవ ఆలయాల్లో కన్నుల పండువగా జరుపుకున్నారు. భక్తులు ఉదయం 5 గంటల నుంచి ఉత్తర ద్వారం ద్వార స్వామి వారి దర్శనం కోసం దేవాలయాలకు చేరుకున్నారు. ఆలయాల నిర్వాహకులు, పండితులు, అర్చకులు సాంప్రదాయ పద్ధతుల్లో శాస్త్రోక్తంగా స్వామి వారిని ఉత్తర ద్వార దర్శించుకునే విధంగా ఏర్పాట్లు చేశారు.

–సాక్షి నెట్‌వర్క్



ఖమ్మంగాంధీచౌక్: స్తంభాద్రి గుట్టపై శ్రీ లక్ష్మీనరసింహ స్వామికి హారతిస్తున్న అర్చకుడు



నేలకొండపల్లి: పూజలు చేస్తున్న భక్తులు



రంగనాయకుల గుట్టపై భక్త జనసందోహం



ఖమ్మంఅర్బన్: పర్ణశాల రామాలయంలో..



కూసుమంచి: జీళ్లచెరువు ఆలయంలో..